

జ్యోతినగర్ : విద్యార్థులతో కలిసి టిఫిన్ చేస్తున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్



పెద్దపల్లి కమాన్ : విద్యార్థులకు టిఫిన్ వడ్డిస్తున్న ఎమ్మెల్యే దాసరి, కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

# సర్కారు విద్యను బలోపేతం చేసేందుకే..

- స్కూళ్లలో ఉదయం టిఫిన్ పంపిణీ
- ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, దాసరి మనోహర్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్
- పాఠశాలల్లో అల్పాహారం పథకం ప్రారంభం

జ్యోతినగర్(రామగుండం), అక్టోబర్ 6: సీఎం కేసీఆర్ విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పిస్తూ రాష్ట్ర విద్యా వ్యవస్థను దేశానికే ఆదర్శంగా నిలుపుతున్నారని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. 21వ డివిజన్ అంగడిబజార్‌లోని ప్రాథమిక పాఠశాలలో సీఎం కేసీఆర్ బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రారంభించి మాట్లాడారు. అమ్మ బిడ్డ ఆకలి తీర్చినట్లు సీఎం కేసీఆర్ పిల్లల కడుపు నింపేందుకు అల్పాహారం పథకాన్ని ప్రవేశ పెట్టారన్నారు. ఈ సందర్భంగా రామగుండం నియోజకవర్గ ప్రజల తరుపున ఎమ్మెల్యే చందర్ సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ అదనపు కలెక్టర్ అరుణశ్రీ, జడ్పీటీసీ ఆముల నారాయణ, కార్పొరేటర్ కౌశిక లత, మున్సిపల్ కమిషనర్ నాగేశ్వర్, ఎంఈవో సంపత్‌రావు, అధికారి స్వరూపరాణి, హెచ్‌ఎం ఆకుల మనోహర్‌రావు, ఉపాధ్యాయులు శారద, అనిత, బీఆర్‌ఎస్ నాయకులు కౌశికహరి, బొడ్డుపల్లి శ్రీనివాస్, ఇనపల్లి తిరుపతి, అతహరోద్దీన్ ఉన్నారు.

**పౌష్టికాహారం అందిస్తే ఏకాగ్రత మెరుగు**

పెద్దపల్లి కమాన్, అక్టోబర్ 6 : జిల్లాలో ఉన్న 549 ప్రభుత్వ పాఠశాలల్లో ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రారంభిస్తున్నామని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ తెలిపారు. పెద్దపల్లి అమర్‌నగర్ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, కలెక్టర్ కలిసి సీఎం అల్పాహారం పంపిణీ పథకాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు కలెక్టర్, ఎమ్మెల్యే స్వయంగా టిఫిన్ వడ్డించారు. వారితో కలిసి టిఫిన్ చేశారు. టిఫిన్ నాణ్యత, రుచిపై కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందించడం ద్వారా వారి ఎదుగుదలకు దోహద పడడంతో పాటు తరగతి గదిలో ఏకాగ్రత మరింత మెరుగవుతుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ మమతారెడ్డి, డీఈవో డి. మాధవి, అకాడమిక్ కో-ఆర్డినేటర్ పీఎం షేక్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



మంథని రూరల్ : మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

**పౌష్టికాహారాన్ని అందించేందుకు బ్రేక్ ఫాస్ట్**

మంథని రూరల్, అక్టోబర్ 6: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకే సీఎం కేసీఆర్ బ్రేక్ ఫాస్ట్ స్కీం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. కాకర్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో ముఖ్యమంత్రి అల్పాహారం పంపిణీ పథకాన్ని జడ్పీ చైర్మన్ ప్రారంభించారు. విద్యార్థులకు టిఫిన్ వడ్డించి, వారితో కలిసి అల్పాహారం తిన్నారు.అనంతరం కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పెరటి కూరగాయల విత్తనాలను ఉపాధ్యాయులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో హనుమా నాయక్, ఎంపీపీ కొండ శంకర్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, ఎంఈవో దాసరి లక్ష్మీ, ఏపీఎం పద్మ, సీడీపీఓ పద్మ, వైస్ ఎంపీపీ కొమ్మిడి స్వరూప్, సర్పంచ్ కన్నెబోయిన పద్మ కొమురయ్యపాల్గొన్నారు.

**సర్కారువిద్యను మరింత బలోపేతం చేసేందుకు సీఎం కేసీఆర్ పాఠశాలల్లో ఉదయం అల్పాహారం పథకం ఏర్పాటు చేశారని రామగుండం, పెద్దపల్లి ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, దాసరి మనోహర్ రెడ్డి, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. జిల్లాలోని పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజకవర్గాల్లో అల్పాహారం పథకాన్ని శుక్రవారం వారు ప్రారంభించారు.**

## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై వన్డే వర్క్‌షాప్

పెద్దపల్లి కమాన్, అక్టోబర్ 6 : పెద్దపల్లి ట్రినిటీ ఇంజినీరింగ్ కళాశాలలో నెక్స్ట్ వేవ్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో బిల్డ్ యువర్ ఓన్ జనరేట్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మోడల్ అనే అంశంపై వర్క్‌షాపు నిర్వహించారు. ఢిల్లీ ఐఐటీకి చెందిన త్రివిక్రమ్ ప్రస్తుత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ మణి గణేశ్, అధ్యాపకులు సురేశ్, రాజిరెడ్డి, డాక్టర్ నటరాజన్, స్వాతి, ప్రభాకర్ ఉన్నారు.

## దవాఖానలో పండ్లు పంపిణీ

ధర్మారం,అక్టోబర్6: యాదవ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శుక్రవారం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. దవాఖానల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యాదవ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి,వేల్పుల నాగరాజు, గొర్ల కాపర్ల సొసైటీ మండలాధ్యక్షుడు జంగ మహేందర్, ఉపసర్పంచ్ ఆవుల లత,ఏఎంసీ డైరెక్టర్ నాడెం శ్రీనివాస్, నాయకులు వేముండ్ల సుభాష్,పంబాల స్వామి, దాగేటి భూమేశ్, పుట్ట తిరుపతి, వేల్పుల రవి, రేషవేని స్వామి,రేషవేని దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగాపూర్‌లో గొర్రెల పంపిణీ

ధర్మారం,అక్టోబర్6: నర్సింగాపూర్‌లో గొల్ల, కుర్మలకు సబ్సిడీ గొర్రెలను సర్పంచ్ సురకంటి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. గ్రామానికి 6 యూనిట్లు మంజూరయ్యాయి. తమకు సబ్సిడీపై గొర్రెలు అందించిన సీఎం కేసీఆర్, మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

## కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లు అందజేత



క్రీడా సామగ్రి అందజేస్తున్న ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య

ఎలిగేడు, అక్టోబర్ 6: మండలంలోని 11 గ్రామాలకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తానిపర్తి స్రవంతి శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మండిగ రేణుక, ఎంపీడీవో, ఎంపీవో శ్రీనివాసమూర్తి, అనిల్‌రెడ్డి, ఏఈ పీఆర్, ఎంపీటీసీలు కొత్తిరెడ్డి ప్రేమలత, కోఆప్షన్ సభ్యుడు ఎండీ ఖలీల్, సర్పంచులు బూర్ల సింధూజ, మాడ కొండాల్‌రెడ్డి, పెద్దోళ్ల అయిలయ్య, గోపు విజేందర్‌రెడ్డి, అర్శనపెల్లి వెంకటేశ్వరరావు, సింగిరెడ్డి ఎల్లవ్వ, నాయకులు తానిపర్తి మోహన్‌రావు, కొత్తిరెడ్డి కమలాకర్ రెడ్డి, నారగోని విజయ్, ఇరుగురాల్ల తిరుపతి, సిద్ది తిరుపతి, బాసంపెల్లి వినోద్, కార్యదర్శులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

**నాగెపల్లిలో..**

రామగిరి, అక్టోబర్ 6: నాగెపల్లిలోని క్రీడా ప్రాంగణంలో యువతకు సీఎం కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య పంపిణీ చేశారు. జడ్పీటీసీ మేదరవేన శారదాకుమార్, ఎంపీడీవో ఇనుముల రమేశ్, ఎంపీవో కాటం భాస్కర్, సర్పంచ్ కొండవేన ఓదెలు, గడ్డం శంకర్, ఆలయ కమిటీ చైర్మన్ వేగోళపు శ్రీనివాస్ గౌడ్, కొండవేన ప్రభాకర్, ఆకుల సతీశ్ పాల్గొన్నారు.

**కమాన్‌పూర్‌లో..**

కమాన్‌పూర్, అక్టోబర్ 6: స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో గ్రామ పంచాయతీ క్రీడా ప్రాంగణాలకు సంబంధించిన క్రీడా సామగ్రిని ఎంపీపీ రాచకొండ లక్ష్మి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీవో శేషయ్య సూరి, కమాన్‌పూర్-2 ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి, సర్పంచ్‌లు ఆకుల ఓదెలు, కటకం రవీందర్, కొండ వెంకటేశ్, ఇటవేన కొమురమ్మ, తొగరి అన్నపూర్ణ, వంశీ, కార్యదర్శులు ప్రశాంత్, ఆనందచారి, రాజ్యలక్ష్మి, రేణుక పాల్గొన్నారు.

## ప్రచార రథం ప్రారంభం

కమాన్‌పూర్, అక్టోబర్ 6: పత్తి విక్రయించే సమయంలో రైతులు పాటించాల్సిన నియమాలు, నిబంధనలపై అవగాహన కల్పించేందుకు శుక్రవారం ప్రచార రథాన్ని మార్కెట్ కమిటీ కార్యాలయం ఎదుట ఏఎంసీ చైర్మన్ దాసరి రాజలింగు జెండా ఊపి ప్రారంభించారు. మార్కెట్ కమిటీ పరిధిలో గల కమాన్‌పూర్, రామగిరి, ముత్తారం మండలాల్లోని అన్ని గ్రామాల్లో ఈ ప్రచార రథం తిరుగుతుందన్నారు. రైతులు సీసీఐ కేంద్రాల్లో పత్తి విక్రయించే సమయంలో పాటించాల్సిన నియమ నిబంధనలపై ప్రచారం చేస్తారన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, నాయకులు గొడిసెల స్వామి, సాన సురేశ్, తోట రాజ్‌కుమార్, జనగామ తిరుపతి, సిబ్బంది ఉన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని వినతి

పెద్దపల్లి, అక్టోబర్6: తెలంగాణ ఈ -పంచాయతీ టెక్నికల్ వింగ్, పెద్దపల్లి జిల్లా ఈ -పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల ఆధ్వర్యంలో టీజీవో జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకర్‌కు శుక్రవారం కలెక్టరేట్‌లో వినతి పత్రం అందించారు. రాష్ట్రవ్యాప్తంగా 33 మంది జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లు , 1619 మంది ఈ -పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లుగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రాజెక్టు మేనేజర్లకు పే స్కేల్ అమలు చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని డీపీఎం రజాక్ కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేశ్, కుమార్, సతీశ్, శ్రీనివాస్, సరిత, నిర్మల, నూతన, చంద్రశేఖర్, కుమార్, ప్రశాంత్, గంగాధర్ పాల్గొన్నారు.

## పోలీస్ ఉద్యోగాలకు ఎంపికైన యువకులకు సన్మానం



మంథని రూరల్ : కానిస్టేబుళ్లుగా ఎంపికైన యువకులను సన్మానిస్తున్న లక్కారం సర్పంచ్ లలిత

మంథని రూరల్(ముత్తారం), అక్టోబర్ 6: పోలీస్ కానిస్టేబుల్ పరీక్షా ఫలితాల్లో ఉద్యోగాలు సాధించిన యువకులను ఆర్జీఎస్ మండల అధ్యక్షుడు అత్తె చంద్రమౌళి, సర్పంచ్ లలిత ఆధ్వర్యంలో లక్కారం పంచాయతీ పాలకవర్గ సభ్యులు సన్మానించారు. లక్కారం గ్రామానికి చెందిన దయ్యాల సంతోష్ ఏఆర్ కానిస్టేబుల్‌గా, బూడిద సాగర్ జైలుశాఖ కానిస్టేబుల్‌గా, మంథని అఖిల్ ఆర్మీ ట్రైనింగ్ పూర్తి చేసుకుని జమ్మూకాశ్మీర్‌లో విధులు నిర్వహించేందుకు వెళ్తుండగా వారిని శుక్రవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అత్తె లలిత, ఎంపీటీసీ ఒద్ది తిరుమలతిరుపతి, ఉప సర్పంచ్ జంగ తిరుపతిరెడ్డి, వార్డు సభ్యులు స్వరూప సారయ్య, నరేశ్, అయిలమ్మ పోశాలు, గ్రామశాఖ అధ్యక్షుడు మాదాడి రమేశ్, ఆర్‌బీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుబర్ల కుమార్, బూడిద ప్రసాద్ పాల్గొన్నారు.

**15 మంది ఎంపిక**

పెద్దపల్లి టౌన్, అక్టోబర్ 6: జిల్లా కేంద్రానికి చెందిన 15మంది యువతి యువకులు పోలీస్ కానిస్టేబుల్ కొలువులు సాధించారు. ప్రభుత్వ ఐటీఐ క్రీడా మైదానంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పెద్దపల్లి ఏసీపీ ఎడ్ల మహేశ్ వారిని సన్మానించి అభినందించారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలను సూచించారు. కానిస్టేబుల్‌గా ఎంపికకు శిక్షణ ఇచ్చిన కోచ్ రాజేశ్‌ను ఈ సందర్భంగా ఏసీపీ ప్రత్యేకంగా అభినందించారు. ఇక్కడ పెద్దపల్లి ఎస్ఐ అర్చుటి మహేందర్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటరెడ్డి, ప్రధానకార్యదర్శి వెంకటేశ్వర్‌రావు, సభ్యులు కొమ్ము జగన్, సంపత్‌రెడ్డి, సంతోష్ రెడ్డి, గుంటి కుమార్ ఉన్నారు.

## స్పోర్ట్స్ మీట్‌లో విద్యార్థుల ప్రతిభ



పతకాలు సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

మంథని రూరల్, అక్టోబర్ 6: వెంకటాపూర్ బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులు స్పోర్ట్స్‌మీట్‌లో సత్తాచాటారు. ఈ మేరకు అండర్ -14, 17విభాగాలలో క్యారమ్, షాట్‌పుట్, కబడ్డీ, లాంగ్ జంప్, ప్రథమ, 100మీటర్ల పరుగులో పతకాలు సాధించారు. వీరిని పాఠశాల ప్రిన్సిపాల్ నాగలత అభినందించారు.